మువ్వన్నెల జెండా రెపరెపలు


పెనుకొండ: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ


పెనుకొండ: జెండాకు వందనం చేస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు
- జాతీయ నాయకుల వేషధారణలో అలరించిన విద్యార్థులు

పరిగి/గోరంట్ల/సోమందేపల్లి/రొద్దం/అమరాపురం/లేపాక్షి/గుడిబండ/పావగడ/మడకశిరరూరల్/పెనుకొండ రూరల్/చిలమత్తూరు/పెనుకొండ/హిందూపురం టౌన్/మడకశిర(అగళి)/రొళ్ల: హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పరిగిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సవిత, జెడ్పీటీసీ శ్రీరామప్ప, వైస్ ఎంపీపీ వేదవతి, శకుంతలమ్మ, తహసీల్దారు సౌజన్యలక్ష్మి, ఎస్‌ఐ శ్రీనివాసులు, ఎంఈఓ లక్ష్మీదేవి, ఎంపీడీఓ సరస్వతి, డీటీ లక్ష్మీనరసింహం పాల్గొన్నారు. గోరంట్లలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్త, సీఐ సుబ్బరాయుడు పాల్గొన్నారు. సోమందేపల్లిలో ఎంపీపీ గంగమ్మ, సర్పంచ్ గంగాదేవి, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎస్‌ఐ మురళీ కృష్ణ తదితరులు జెండాను ఆవిష్కరించారు. రొద్దంలో తహసీల్దార్ అనంతచారి, ఈఓఆర్డీ కేశవరెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్, ఎస్‌ఐ నాగస్వామి, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అమరాపురంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఏఓ భాస్కర్, ఏపీఎం తిప్పన్న, ఎంఈఓ సత్యనారాయణ తదితరులు జెండాను ఆవిష్కరించారు. గుడిబండలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, ఈఓఆర్డీ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. పావగడలోని స్టేడియం మైదానంలో ఎమ్మెల్యే వెంకటరమణప్ప జెండాను ఆవిష్కరించారు. రక్షక భటులు, హోం గార్డులు, విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ ఈ వేడుకల్లో టిపి ఈఓ శివరాజయ్య, మున్సిపల్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, ముఖ్యాధికారి జగారెడ్డి, సీఐ అజయ్ సారథి, బీఈఓ అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు. పెనుకొండ మండలంలోని గుట్టూరు, వీజీ పాళ్యం, రాంపురం, కొండంపల్లి పాఠశాలల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. మడకశిరలో డిప్యూటీ తహసీల్దార్ అంజినేయులు, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, కమిషనర్ ప్రభాకర్‌రావు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. చిలమత్తూరులో ఎస్‌ఐ శ్రీనివాసులు, గ్రంథాలయ అధికారి మల్లికార్జున, సర్పంచులు లక్ష్మీదేవమ్మ, తిరుమలేష్ తదితరులు జెండాను ఆవిష్కరించారు. హిందూపురం మండలంలోని కె.బసవనపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న డ్వాక్రా మహిళా సంఘం కమిటీ హాల్ వద్ద గణతంత్ర వేడుకలు జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, జోత్స్నారెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రొళ్ల మండలంలోని ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయంలో వైస్ ఎంపీపీ నాగరాజు, సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో చైర్మన్ మోతిరాంనాయక్, రొళ్ల అంబేడ్కర్ విగ్రహానికి మడకశిర మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. అగళిలోని ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ లావణ్య, తహసీల్దార్ డీటీ సుబ్బరావు, ఏఓ కార్యాలయంలో ఏఓ శేఖర్‌నాయక్‌తో పాటు అన్ని సచివాలయం ఆవరణంలో సర్పంచులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెనుకొండలోని నగర పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంకరనారాయణ జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, వైఎస్సార్‌సీపీ టౌన్, మండల కన్వీనర్లు బోయ నరసింహ, నాగలూరు బాబు, కౌన్సిలర్లు తయూబ్, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.


మడకశిరరూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..


పరిగి: ఏపీఆర్ఎస్ కొడిగెనహళ్లిలో..


సోమందేపల్లిలో జెండాకు వందనం..


గోరంట్ల: తహసీల్దార్ కార్యాలయం వద్ద ..


హిందూపురం టౌన్: కె.బసవనపల్లిలో..


లేపాక్షి: నవోదయ విద్యాలయంలో విద్యార్థుల విన్యాసాలు


పావగడ: పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణప్ప

క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

సోమందేపల్లి: మండలంలోని పందిపర్తి గ్రామంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పాల్గొనే కార్యక్రమానికి అధికారులు ప్రజాప్రతినిదులు హాజరు కావాలని కోరారు.

రొళ్ల మండలంలో..

రొళ్ల: మండలంలోని గుడ్డగుర్కి, వన్నప్ప పాళ్యం గ్రామంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ ఏఓ ఆరాధ్య, సర్పంచ్ హరికృష్ణ గురువారం సాయంత్రం తెలిపారు.

లారీని ఢీకొన్న ఆటో



సోమందేపల్లి: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద గురువారం రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటనలో రైతు రామకృష్ణ గాయాలపాలయ్యాడు. గుడిపల్లి నుంచి ఆటోలో చింత పండును మార్కెట్‌కు తరలిస్తుండగా.. రోడ్డుపై ఉన్న లారీని వెనుక వైపు నుంచి ఆటో ఢీ కొంది. గాయపడిన రైతు రామకృష్ణను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ప్రారంభం


మడకశిరరూరల్: మండల పరిధిలో చందకచెర్ల గ్రామంలో భక్తులు, దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయంలో గురువారం గంగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ప్రారంభమయ్యాయి. పురోహితులు గంగపూజ అఖండ దీపారాధన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం గంగమ్మ దేవి విగ్రహ ఊరేగింపు, శనివారం కలశస్థాపన, గణపతి పూజ, ఆదివారం జలాధివాసం, క్షీరాధివాసం, హోమం, సోమవారం విగ్రహ ప్రతిష్టాపన, కుంభాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ముగిసిన విగ్రహాల ప్రతిష్ట


మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పెనుకొండ రూరల్: దుద్దేబండ పంచాయతీలోని చంద్రగిరిలో గత మూడు రోజుల నుంచి హోమాలు, కలశస్థాపన, విశిష్ట పూజలు చేపట్టారు. గురువారం వినాయకుడు, అన్నపూర్ణేశ్వరి దేవి, సిద్దేశ్వరుడు, సుబ్రహ్మణ్యం స్వామి, కాలభైరవుడి విగ్రహాలను ప్రతిష్టించారు. పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర నారాయణ ప్రత్యేక పూజలు చేయించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వైశాలి జయశంకర్ రెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దొడగాటమ్మ, కరియమ్మల విగ్రహ ప్రతిష్ట


హలుకూరులో హోమం నిర్వహిస్తున్న అర్చకులు

అమరాపురం: మండలంలోని హలుకూరు గ్రామ పొలిమేరలో వెలసిన దొడగాటమ్మ, కరియమ్మ దేవతల విగ్రహాలను గురువారం భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అర్చకులు వివిధ పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం భక్తులు తెచ్చిన పూలతో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళ హారతి ఇచ్చారు. హలుకూరు, చిట్నడకు, కాచికుంట, ఉదుగూరు గ్రామాల నుంచే కాక సమీప మండలాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదానం చేశారు.

బొలెరో బోల్తా: డ్రైవర్‌కు గాయాలు



పెనుకొండ రూరల్: చెన్నై నుంచి హైదరాబాద్‌కు టైల్స్ లోడ్‌తో వెళ్తున్న టీఎస్ 51ఎల్ 5824 నంబర్ బొలెరో గుట్టూరు సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద గురువారం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్ సత్య రాజు స్వల్పంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు.

ఉత్తమ సేవాకర్తలకు అవార్డుల ప్రదానం



ఉదయ్‌కుమార్‌కు ఉత్తమ సేవాకర్త అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: పట్టణంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, సేవాకర్తలకు ఉత్తమ సేవాకర్తల అవార్డులను ప్రదానం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యాలయ ఆవరణలోని గాంధీజీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరోనా సమయంలో ఉచిత సరుకుల పంపిణీ, వందలాది మందికి రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ సహిత వస్తువుల వినియోగం తదితర సేవలు అందించిన 16 మందికి అవార్డులు అందజేశారు.

సేవలకు మెచ్చి.. పురస్కారాలు అందించి


అమరాపురం: కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న కార్యదర్శి ఈరన్న


అమరాపురం: ప్రశంసా పత్రాలను చూపుతున్న పోలీసులు


పెనుకొండ: జాబిలి చాంద్ బాషా


పెనుకొండ: వెటర్నరీ ఉద్యోగి మహేష్

అమరాపురం: మండలంలోని వలస సచివాలయంలో కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న ఈరన్న సేవలను గుర్తించిన అధికారులు ఉత్తమ కార్యదర్శి అవార్డుకు ఎంపిక చేశారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా ఈరన్న అవార్డు అందుకున్నారు.

కియా ఎస్‌ఐ వెంకటరమణకు..

పెనుకొండ రూరల్: విధి నిర్వహణలో అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తుగా కియా ఎస్‌ఐ వెంకటరమణకు కలెక్టర్ బసంత్ కుమార్ గురువారం ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందజేశారు.

హంతకులను పట్టుకున్నందుకు ప్రశంస..

అమరాపురం: మండలంలోని హేమావతి గ్రామంలో పురోహితుడిని నవంబర్ 4వ తేదీన అతి కిరాతకంగా హత్య చేసిన విషయం విధితమే. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసు అధికారులు, క్లూస్‌టీం సభ్యులు హంతకులను పట్టుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. ప్రస్తుత మడకశిర సీఐ.సురేష్‌బాబు, అమరాపురం ఎస్‌ఐ.బీటీ.వెంకటేశ్వర్లు, ఎస్‌హెచ్‌ఓ.వెంకటేశ్, పీసీ.గంగాధర్ ఈ కేసులో చాక చక్యంగా వ్యవహరించారు. హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో కలెక్టర్ బసంత్ కుమార్ చేతులమీదుగా నలుగురు పోలీసు అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు.

చిలమత్తూరు: ఉత్తమ సేవలను గుర్తించి మండలంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఎస్‌ఐ శ్రీనివాసులు, సెబ్ ఎస్‌ఐ ఓంసింహ, సర్వేయర్ నరేష్ కుమార్ తదితరులు అవార్డులను అందుకున్నారు.

పెనుకొండ: పట్టణంలోని పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్న మహేష్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

హిందూపురం: హిందూపురంలోని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, టుటౌన్ సీఐ వెంకటేశులు, సెబ్ సీఐ లక్ష్మీదుర్గయ్య,మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమణ, ట్రాఫిక్, పలువురు పోలీసులు,అర్‌అండ్‌బి, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖల్లో సిబ్బంది, అధికారులకు కూడా ప్రసంశప్రతాలు అందుకున్నారు.

పెనుకొండ: పెనుకొండకు చెందిన ఉపాధ్యాయుడు, కవి, సాహితీవేత్త అయిన జాబిలి చాంద్ బాషాకు ఉత్తమ సేవా పురస్కారం దక్కింది.

పరిగి: జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ చేతుల మీదుగా ఎంఈఓ లక్ష్మీదేవి, ఉత్తమ డిజిటల్ అసిస్టెంట్‌గా కొడిగెనహళ్లి–3 సచివాలయ ఉద్యోగి ఇమ్రాన్‌ఖాన్ అవారుల్లు అందుకున్నారు. అదేవిదంగా పెనుకొండలో సబ్‌కలెక్టర్ కార్తీక్ చేతుల మీదుగా మండల తహసీల్దారు సౌజన్యలక్ష్మీ, డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనరసింహం, జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ రఫీక్, ఉత్తమ వీఆర్వోలుగా నరసింహులు, సుహేబ్, మండల సర్వేయర్ సుమిత్రతో పాటూ ప్రభుత్వ ఉత్తమ ఉద్యోగుల అవార్డులు అందుకున్నారు.

వేడుకగా శివలింగం ప్రతిష్ట


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

హిందూపురం: పట్టణానికి తలమానికంగా 32 రాతి స్తంభాలతో నిర్మించిన రాతి శివాలయంలో గురువారం వేదమంత్రోచ్చరణల మధ్య ఉమానర్మదేశ్వరస్వామి శివలింగం, నంది, గణపతి, సుబ్రమణేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్ట కనుల పండువగా సాగింది. అనంతరం ఆలయ ఆవరణలో కలశాలను భక్తులు తలపై పెట్టుకుని మూలవిరాట్ శివలింగానికి అభిషేకాలు చేశారు. అలాగే పంచామృత, రుద్రాభిషేకం, గోపూజ, మహాకుంభాభిషేకం, మహాపూర్ణాహుతి చేపట్టారు. ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అన్నదానానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా కల్యాణ మండపం నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. అనంతరం రాతి శివాలయం ధ్వజస్తంభం, శిల్పాలు చెక్కిన శిల్పులను సన్మానించి నగదు బహుమతి అందజేశారు. అలాగే మధ్యాహ్నం ఎమ్మెల్యే బాలకృష్ణ, వసుంధర తరలి వచ్చి మూలవిరాట్ ఉమానర్మదేశ్వర శివలింగాన్ని దర్శించుకున్నారు.

4న తిరుమలకు పాదయాత్ర

లేపాక్షి: మండలంలోని పి.కొత్తపల్లి నుంచి వేంకటేశ్వరస్వామి దర్శనానికి ఫిబ్రవరి 4వ తేదీన తిరుమలకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని శ్యాంకుమార్, తిమ్మారెడ్డి, శ్రీనాథరెడ్డి, అశ్వత్థప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలినడకన తిరుమలకు వచ్చే వారు 9618668874, 9885990970 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

అంబేడ్కర్ ఫొటో ఎందుకు పెట్టలేదు?

పావగడ: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటాన్ని పూజకు పెట్టకపోవడంతో ముఖ్యాధికారి జగరెడ్డితో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. అంబేడ్కర్ ఫొటో ఎందుకు పెట్టలేదని ముఖ్యాధికారిని ప్రశ్నించారు. అంతలోనే హడావుడిగా అంబేడ్కర్ చిత్రపటాన్ని తెచ్చి పెట్టడంతో గొడవ సద్దు మణిగింది. అనంతరం వేడుకల వేదికపై ఉన్న ముఖ్యాధికారి జగరెడ్డికి, ఓ విలేకరి మధ్య మళ్లీ అంబేడ్కర్ చిత్రపటంపై గొడవ జరిగింది. చివరకు ఎమ్మెల్యే వెంకటరమణప్ప జోక్యంతో గొడవ సద్దుమణిగింది.

గురువుకు నివాళి


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: తిరుపతి మెడికల్ కళాశాలలో పీజీ చేస్తున్నప్పుడు ఎమ్మెల్యే తిప్పేస్వామికి విద్యాబుద్ధులు నేరిన ప్రొఫెసర్ సుందరయ్య యాదవ్ (94) గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి తిరుపతికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ


భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ

లేపాక్షి: లేపాక్షి పంచాయతీ పరిధిలోని గలిబిపల్లి క్రాస్ నుంచి గలిబిపల్లి బస్టాండు వరకూ బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బాలకృష్ణ గురువారం మధ్యాహ్నం భూమి పూజ చేశారు. రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర నిధులు రూ.34 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. రోడ్డు పనులు వేగవంతం చేయడానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

బియ్యం ప్యాకెట్ల వితరణ

చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్ట్‌లోని దివ్యాంగుల సమర్థనం ట్రస్ట్‌కు మండల ఆర్‌ఎంపీల సంఘం సభ్యులు గురువారం ఐదు బియ్యం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎంపీలు విశ్వనాథ్‌రెడ్డి, గురుప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట



పరిగి: మండలంలోని బీచిగానిపల్లిలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉదయం నుంచే ఆలయంలో కలశార్చన గురు పూజ అనంతరం శ్రీవారి విగ్రహాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకుడు శ్రీనాథ్‌శర్మ బృందం ప్రతిష్టించింది. అనంతరం స్వామి మూలవిరాట్‌కు నేత్రోన్మీలనం, కలశహోమాలు, పంచామృత అభిషేకం, పూర్ణాహుతి, జ్వాలా తోరణం, ధేనూ దర్పణ దర్శనం చేయించారు. భక్తులకు మహా సర్వదర్శనం కల్పించి మహామంగళహారతి అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపీడీఓ సరస్వతి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనరసింహం, వీఆర్వో నరసింహులు పాల్గొన్నారు.

అర్ధ మండల పూజలు

పావగడ: తాలూకాలోని కే.సేవాలాల్ గ్రామంలో గురువారం లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ స్వామి మాలధారుల అర్ధ మండల పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారులు సేవాలాల్ చిత్రపటాన్ని వీధుల్లో ఊరేగించారు. భక్తిగీతాలు ఆలపిస్తూ భజనలు చేశారు. తండా మహిళలు లంబాడీ నృత్యంతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో గ్రామ నాయక్, దావో, కార్బరి తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి


కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న వసుంధర

లేపాక్షి: విద్యార్థినులు ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయిలో రాణిస్తారని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ కంపెనీ యజమాని బ్రాహ్మిణి రూ.3.60 లక్షల విలువ చేసే 3 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ప్లాంట్‌ను వితరణ చేయగా.. వసుంధర దేవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పేద విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని ఈ ప్లాంట్‌ను హెరిటేజ్ కంపెనీ వారు వితరణ చేశారన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని పాఠశాల, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు మెమొంటోలు, బహుమతులు ప్రదానం చేశారు.

కమనీయం.. సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

రొళ్ల: మండల పరిధిలోని రత్నగిరిలో వెలసిన సుబ్రహ్మణ్య స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. ముందుగా రుద్రాభిషేకం, దీక్షహోమం, బలిప్రదాన, జపానుస్టానం చేసి బ్రహ్మణ్య స్వామి సమేతంగా వల్లిప్రభ అమ్మవారిని అభిషేకించారు. అనంతరం వెండి, బంగారు ఆభరణాలతో పాటు పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి మహా మంగళారతి చేశారు. వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారి కల్యాణాన్ని జరిపించారు. సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి బ్రహ్మరథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

మడకశిరరూరల్: నీలకంఠాపురం గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీ దేవికి వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించిన అర్చకులు చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. అదే విధంగా నీలకంఠేశ్వర స్వామి సముదాయ ఆలయాల్లో ఉత్సవమూర్తులకు పురోహితులు సంప్రోక్షణ, ప్రాణ ప్రతిష్ట, జీవాధితత్వ హోమం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి పాల్గొన్నారు.